ఆఫీసు రామాయణంలో ఆవకాయ పిడకలవేట!

# ఆఫీసులో ఆవకాయ —
# గోతులో వెలక్కాయ

బి.వి.యస్. రామారావు



ఎఫిషియన్సీ, సిన్సియారిటీతోబాటు, హానెస్టీ, ప్రాంప్ట్‌నెస్ వున్న, ఆఫీసర్లలో చెప్పుకోతగ్గవాడు నరసింహం.

యమ స్ట్రిక్టు, పరమజిడ్డు, బొత్తిగా హానెస్టు అని పేరుపడ్డ నరసింహం అంటే ఆఫీసు సిబ్బందికి సింహస్వప్నం. కాకాసురుడు, ఉత్తరాసురుడు, దక్షిణాసురుడు లాంటి రాక్షసులను సైతం రాచి రంపాన పెట్టగల సామర్థ్యం బోల్డంత వుంది నరసింహానికి.

అందుకే డక్కా మొక్కీలు తిన్న వాళ్ళని, అచ్చోసిన ఆబోతుల్లా విడిచి పెట్టేసిన వాళ్ళని యేరి నరసింహందగ్గర పడేస్తారు పై అధికారులు, వాళ్ళనో లైన్లో పెడతాడన్న ధీమాతో.

*　　　*　　　*

పేకాట జాగారం బాపతు మైకంతో గేటు దాకా వచ్చిన మేనేజరు శ్రీముఖలింగం లేటైనందుకు నరసింహానికి ఏం సంజాయిషీ చెప్పాలో ఖరారు చేసుకొని, మరో కారాకిళ్ళీ బిగించి, పెద్ద పెద్ద అంగలతో మెట్లెక్కేసరికి ఆఫీసు గడియారం పన్నెండు కొట్టింది.

టీచరు లేని క్లాసులా ఆఫీసంతా గగ్గోలుగా వుండడంతో నరసింహం కేంపెళ్ళుంటాడని పసిగట్టి తమాయింపుగా నిట్టూర్చి ధైర్యంగా దూరాడు ఆఫీసులోకి.

"శిష్యులందరూ ఏదో మహాసభ జరుపుతున్నట్లుంది. ఏమిటో విశేషం?" అంటూ హెడ్ క్లార్కు అహోబిలం చుట్టూ మూగిన సిబ్బందిని తాపీగా చేరుకున్నాడు శ్రీముఖలింగం.

"రండి గురూ! జన్మానికో శివరాత్రి అన్నట్లు యిందాకనే మన రంకుమొగుడు కేంపెళ్ళాడు మూడు రోజులదాకా రాడు. ఇప్పుడే కాస్త ఊపిరాడుతుంటే పచ్చిగాలి పీల్చుకుంటున్నాం" అన్నాడు అహోబిలం ఓ పట్టు పొడుం పీలుస్తూ

"మన ఆఫీసు రానురాను బొత్తిగా బందిలిదొడ్డి అయిపోతోందయ్యా" ఆవలించాడు శ్రీముఖలింగం.

"మన జాతకాల్లో జైలుశిక్ష అనుభవించాలని రాసుంది కాబోలు. ఇప్పుడు ఈ ఆఫీసులో నరసింహంగాడి హయాంలో అనుభవించేస్తున్నాం" అన్నాడు ఎస్టాబ్లిష్‌మెంటు క్లార్కు నందికేశ్వరుడు బాధపడిపోతూ.

"జైల్లోనన్నా కాస్త ఫ్రీగా వుండచ్చు. ఇది మరీ యుద్ధఖైదీల జైలు" అని వాపోయాడు బడ్జటు క్లార్కు విరూపాక్షయ్య.

"మరే, ఎక్కడో మిలిటరీలో వుండవలసిన శాల్తీ మన కాఫీసురుగా తగలడి దుంప తెంచి వేపుకు తినేస్తున్నాడు" అని కోప్పడ్డాడు ఎక్కౌంట్సు క్లార్కు పినాకపాణి.

"మొన్నామధ్య నేదో రిఫరెన్సిచ్చి ఫైలు నంబరడిగాడు. అసలు నా డేట్ ఆఫ్ బర్త్ నాగ్గుర్తుండదు. అలాంటిది ఎన్ని గుర్తు పెట్టుకు చెప్పగలను. కాస్త తటపటాయించానో లేదో, రిఫరెన్సులూ వాటి ఫైలునంబర్లూ నాచేత బట్టీ పట్టించి అప్ప చెప్పించుకున్నాడు. పీనుగ" అని పళ్ళు కొరుక్కున్నాడు రికార్డు కీపరు పకీరు.

"అబ్బ! ఈ నసగాడితో ఎలా

"వేగడం" జుట్టు పీక్కున్నాడు విరూపాక్షయ్య.

"నసా ! వరమ నసా ! కవర్లంటించ డానికి జిగురయిపోయిందంటే. స్టాంపులెలాగా అంటిస్తావుకదా అవి పెట్టి అంటించెయ్ అన్నాడు. స్టాంపులే సరిగ్గా అంటుకోడంలేదూ ! మరెలా? అన్నాను. దాంతో విరుచుకుపడి పోస్టుమాస్టర్ జనరల్‌కి నాలుగు పేజీల కంప్లైంట్ రాసి స్టాంపుల ఖరీదులో జిగురుకు రిబేటు యివ్వాలని పట్టుబట్టాడు". ఫిర్యాదు చేశాడు డిస్పాచ్ క్లార్కు పుణ్యకోటి.



"అంతెందుకు సార్ ! మన పినాకపాణికి ఇరవై పేజీల స్టేట్ మెంట్‌లో ఒక అంకె పొరపాటు వేశాడని పదిపేజీల ఛార్జిషీటిచ్చి కరాబయిన కాయితాల ఖరీదు జీతంలో తెగ్గొట్టలేదూ?" అందరకూ జ్ఞాపకం వున్న విషయం మరోసారి గుర్తు చేశాడు నందికేశ్వరుడు.

"అడిగేవాడు లేకపోతేసరి. పదిపేజీల కాయితాలేకాక టైపింగుకూడా దండగ." అని కోపంగా చీది ముక్కులో మరోపట్టు బిగించాడు అహోబిలం.

"ఛార్జిషీటు టైపు చేయించలేదుసార్ ! ఈ శిక్ష టైపిస్టుకెందుకూ, నీమీద ఛార్జిషీటు నీ సొంత కాయితాలతో నువ్వే డ్రాఫు చేసి పట్టమన్నాడండి. చచ్చినట్లు వేళ్ళరిగేలా రాసి పట్టికెళ్ళాను" అన్నాడు బిక్క చచ్చిపోతూ పినాకపాణి.

"భేష్ ! బావుంది. ఇదంతా లేడీ టైపిస్టుమీద జాలికాబోలు" అంటూ ఓ విసురు విసిరాడు శ్రీముఖలింగం.

"అదేం కాదు సార్ ! నాలుగు కాపీలు కావలసినపుడు కార్బను పెడతానంటే నీకివ్వాళ పెద్ద పనేంలేదూ, నాలుగుసార్లు విడివిడిగా కొట్టు. నీక్కాస్త ప్రాక్టీసు అవడమే కాకుండా కార్బను ఖర్చు గవర్నమెంటుకి ఆదా అవుతుంది అంటారండి. ఈ ఆఫీసుకో దణ్ణంపెట్టి సెలవు పెట్టేద్దామనుకుంటున్నాను." అంది టైపిస్టు చంద్రసహోదరి తన కీచుగొంతు చించుకుంటూ.

"అసలు సెలవంటూ యిస్తే కదా. మొన్నామధ్యని మా బామ్మ పోయిందని డూబ్ చేసి సెలవు పెట్టబోయాను. కేజువల్ లీవు ఒక హక్కు కాదు. అది ఒక అవకాశం మాత్రమే. చచ్చిన బామ్మ ఎలాగూ తిరిగి రాలేదు కనుక దాచుకో, సెలవులన్నీ నీ పెళ్ళికి-అంటూ బోడి సలహా ఇచ్చాడు" అన్నాడు పెళ్ళికాని కూష్మాండేశ్వరరావు. చంద్రసహోదరిని మొగంలో మొగం పెట్టి జుర్రేస్తున్నట్టు చూస్తూ.

"ఏమాట కామాటే చెప్పుకోవాలి. సెలవల్లో కాని, ఆదివారాలుకాని ఈ అయ్య ఎవ్వరికీ పనిచెప్పడు. పాత ఆఫీసరు నాచేత వెట్టి చాకిరీ చేయించుకున్నాడు. ఇప్పుడు ఈ అయ్యగారిదగ్గర హాయిగా వుంది" అంటూ సంతోషించాడు అటెండరు పరవయ్య.

"ఔనండోయ్ ! అదీ పాయింటే. క్రితం నెల కలెక్టరుగారు ఆదివారం కాన్ఫరెన్సు పెడితే ఆదివారం సెలవుకనుక మరో రోజయితే వస్తాను, అని ఖచ్చితంగా రాసేశాడు, మన (శాష్టుడు" అన్నాడు పుణ్యకోటి.

"మనవాడు హానెస్టుకనక ఆడింది ఆట, పాడింది పాటగా సాగిపోతోంది" విసుక్కున్నాడు విరూపాక్షయ్య.

"ఎవడిక్కావాలి బోడి హానెస్టీ! లోకమంతా అంటయినపుడు నలుగురితోబాటు నారాయణా అని పోవాలికాని. వీడొక్కడూ మడిగట్టు క్కూర్చుంటే సరిపోతుందా" కోప్పడ్డాడు శ్రీముఖలింగం.

"మడిగట్టుకో మనండి. మట్టిలో దేకమనండి. మనకెందుకు. ఇలా అందరినీ రాసి రంపాన పెట్టడం యెందుకు" మండిపడ్డాడు అహోబిలం.

ఫోన్ మోతకు ఉలిక్కిపడి ఎవరిసీట్లోకి వాళ్ళు జారుకున్నారు.

"ఆ శని పీనుగే అయ్యుంటాడు. మనం ఏంచేస్తున్నామో అని పసిగట్టడానికి ఇలాగే ఫోను చేస్తుంటాడు. చవట తెలివి."

## మనసు అంచులో

అభిప్రాయాలు మొలవవు
ఎండుగడ్డిలో.
అవి మొలుస్తాయి
పచ్చదనాన్ని ప్రబోధించే
విత్తు కడుపులో.

ఆదర్శాలు నిలవవు
సుడిగాలిలో.
అవి నిలుస్తాయి
ఉన్మాదాన్ని నిర్మూలించే
ఊపిరి పాదులో.

అంతరంగాలు కలవవు
బొమ్మలాటలో.
అవి కలుస్తాయి
మృతిని అమృతీకరించే
మనసు అంచులో.

—డాక్టర్ సి. నారాయణరెడ్డి

అంటూ కిళ్ళీ ఊసేసి ఫోను అందుకున్నాడు శ్రీముఖలింగం మేకపోతు గాంభీర్యంతో.

"హలో ! హలో !"

.... .... ....

"నరసింహంగారు లేరండి కేంపులో వున్నారు. నేను ఆఫీసు మేనేజర్ని. నాకు చెప్పండి."

.... .... ....

"ఫరవాలేదు. నాకు చెప్పండి."

.... .... ....


"ఎంత ? వందా ?"

.... .... ....

"ఎంతమాట. ఆ విషయం నా కొదిలెయ్యండి." అంటూ గుటకేసి మురిసిపోయాడు శ్రీముఖలింగం.

చెవులు రిక్కించి వింటున్న సిబ్బంది యావత్తూ బేరమేమిటో తెలుసుకోవాలని ఆపురావురుమంటూ మేనేజరుని చుట్టుముట్టారు.

"అబ్బే, ఏముంది. నరసింహంగారి


తారల ఫోటోలు
శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని.. సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. ఏయన్నార్.. ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు.. మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి!
వీరిలో ఎవరిఫోటో కావాలన్నా ఫోటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....!
ఫోటోలతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకంకూడా పంపబడును!
ఏఏ ఫోటో కావాలో వ్రాయడం మరువకండి!
వై.కె. మూర్తి.
బాసరివారి వీధి * విజయవాడ-2.

చిన్నకూతురు ట్రంక్‌కాల్ చేసింది. ఇంట్లో ఆవకాయ పెట్టినప్పుడు మరో వంద కాయలు అదనంగా పెట్టి అనకాపల్లి పంపించమని అమ్మగారికి కబురు చెప్పమంది. కనక ఈ కబురు మనం పట్టుకెళుతున్నాం" అంటూ చేతులు దులిపి మరో కిళ్ళీ బిగించాడు.

"ఆ" దొరికిం. దన్నాడు అహోబిలం.

"ఏమిటీ" అన్నాడు శ్రీముఖలింగం.

"దొడ్డిదారి" అన్నాడు అహోబిలం.

"ఆహా" అంటే "ఓహో" అన్నారు అందరూ.

* * *

రివాజు ప్రకారం కేంపునుంచి యెకాయెకీ ఆఫీసుకే వచ్చాడు నరసింహం.

ఆఫీసులోకి అడుగుపెట్టేసరికి అక్కడ ఒక్కపిట్టలేదు. అన్ని సీట్లూ ఖాళీ. కనీసం అటెండరుకూడా లేకపోగా "యివ్వాళ సెలవేంటి చెప్మా" అని దవడగోక్కొని శెలవుకాదని నిర్ధారణ చేసుకొని ఎవడైనా పోయాడేమోనని అనుమానపడి తన రూమ్‌లో కెళ్ళాడు. టేబిలుమీద ఒక కవర్ల దొంతర వుంది. కవర్లు చించి చూశాడు. అవన్నీ ఆఫీసు సిబ్బంది పంపిన సెలవు చీటీలు! మూకుమ్మడిగా సెలవుపెట్టినందుకు మొదట ఆశ్చర్యపోయి, తరవాత చిరాకుపడి, కోపంగా యింటి ముఖం పట్టాడు నరసింహం. ఇంట్లో భార్య కామాక్షికూడా లేకపోవడంతో మరింత ఆశ్చర్యపోయి తన గదిలో బట్టలు మార్చుకుంటూ కిటికీగుండా పెరట్లోకి చూసిన నరసింహం కొయ్యబారిపోయాడు.

ఆఫీసు యావత్తూ పెరట్లో ప్రత్యక్షమయింది.

ఆవకాయ పెట్టడం అన్న ప్రక్రియ యుద్ధప్రాతిపదికపై ఓ యజ్ఞంలా సాగుతోందక్కడ.

అటెండరు పరమయ్య మామిడికాయ బస్తాల్ని చరచరా నూతిపళ్ళెం దగ్గరకు ఈడ్చుకుపోయి దబదబా సిమెంటు తొట్టిలోకి వంచేస్తుంటే, డిస్పాచ్ క్లార్క్ పుణ్యకోటి బిరబిరా వాటిని కడిగేసి గబగబా బుట్టల్లో కెక్కిస్తున్నాడు.

నిండు బుట్టల్ని రికార్డు కీపరు పకీరు టకటకా తుంగచాప మీదకు రవాణా చేస్తుంటే, రిసీట్ క్లార్కు కూర్మావతారం వాటిని సైజులు వారీగా చకచకా గుట్టలు కట్టేస్తున్నాడు.

ఆ గుట్టల చుట్టూ కూర్చున్న ఎష్టాబ్లిష్‌మెంటు క్లార్కు నందికేశ్వరుడూ, బడ్జటు క్లార్కు విరూపాక్షయ్య కాయల్ని మర

డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ | శ్రీలేఖ | చారిత్రాత్మక నవల

భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికే ఈ నవల 'విజయ' మాస పత్రికలో ధారావాహికంగా ఏడాదిన్నరపాటు ప్రచురితమైనది. క్రీ. పూ. 200 సంవత్సరాల క్రితం జరిగిన మహోజ్జ్వల చారిత్రక గాథ.

నేటి గుంటూరు జిల్లాలోని అమరావతిని (ఆనాటి ధాన్య కటకము) రాజధానిగా చేసుకుని పరిపాలించిన ఆంధ్ర శాతవాహనులు ఉత్తర భారతంలో ఉజ్జయిని వరకు జయించి అక్కడ తెలుగు జెండా ఎగురవేసిన గాథ యిది.

విడుదల : 5-1-1982 వెల : రు. 20/-లు. విడుదలకు ముందే ఆర్డరిస్తే 19/-లకే. మీ ఆర్డరుని నేడే బుక్ చేసుకుని 1 రూ. లాభం పొందండి.

వాహినీ పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002. ఫోన్ నెం. 73686.

VTS/V/82



క_త్తిపీట్లతో కసకసా తరిగేస్తున్నారు.

పైపిస్టిణి (ఆడ పైపిస్టు) రెప రెపలాడుతున్న ఆర్గండి కొంగు బిగించి, మిసమిస లాడుతూ, రోట్లో సరుకుల్ని ధనధనా దంచేస్తుంటే, పైపిస్టుడు (మగ పైపిస్టు) కూష్మాండేశ్వరరావు నిగనిగలాడుతున్న స్టైప్ కటింగ్ జులపాల్ని ఎగదోసుకుంటూ పైపిస్టిణి ప్రదర్శించే వివిధ భంగిమలకూ జిలజిల్లాడిపోతూ, రోట్లో సరుకుని గిరగిరా జల్లిడ పట్టేస్తున్నాడు. కువకువ లాడుతున్న ఈ జంటను చూసిన నరసింహానికి వళ్లు చుర చురా మండసాగింది.

ఎక్కౌంట్సు క్లార్కు పినాకపాణిఘుమఘుమలాడుతున్న ఆవ, కారం, ఉప్పు వగైరా గుండల్ని తగుపాళ్ళలో జరజరా కలిపేస్తుంటే, మేనేజరు శ్రీముఖలింగం గుండలో మామిడికాయ ముక్కల్ని బుర బురా కలిపేసి జాడీల్లో దబ దబా నింపగా హెడ్ క్లార్కు అహోబిలం వాటిల్లో జల జలా నూనెపోసి మూతల్ని గిరగిరా తిప్పేస్తున్నాడు. వీళ్ళని కొరకొరమంటూ చూసిన నరసింహం మనసు చిరచిరలాడి పోయింది.

కిటకిటలాడే ఈ సిబ్బందిపై కంజాయింపుగా గిరగిరా తిరుగుతూ అష్టావధానంతో గిలగిల్లాడుతున్న కామాక్షిని చూసిన నరసింహానికి అరికాలిమంట భగ భగా నెత్తికెక్కగా పళ్ళు పటపటా కొరుక్కున్నాడు.

యాంత్రికంగా పెరటి గుమ్మంకేసి నడిచాడు నరసింహం.

నరసింహాన్ని చూసికూడా చూడనట్టు అందరూ తమతమ నిర్వాకోద్యమాన్ని మరింత ఉధృతంచేసి వొకళ్ళమీద వొకళ్లు పోటీపడి క్రెడిట్ సంపాదించేస్తున్నారు.

చటుక్కున మొగుడ్ని చూసిన కామాక్షి మొఖం చాటంత చేసుకొని, మురిసిపోతూ చెంగుచెంగుమంటూ మొగుడికెదురేగింది.

అమాంతంగా జబ్బట్టుకొని ఇల్లాల్ని గదిలోకి ఈడ్చుకుపోయాడు ఉగ్ర నరసింహం.

"ఇదంతా ఏమిటే నిన్ను తగలెయ్యా"

"కనబట్టంలే ఆవకాయ పెడుతున్నాం"

"వీళ్ళందర్నీ ఎందుకు పిలిపించావు?"

"నేనేం పిలవలేదు. పాపం వాళ్ళే కలగజేసుకొని సాయం చేస్తున్నారు. మొన్న మన చిన్నమ్మాయి ఫోన్ చేసిందట, ఒక వంద కాయపెట్టి పంపించమని. ఒంటరిదాన్ని. నాకెలా కుదురుతుందని భయపడ్డాను. అదేంటమ్మా! మేమంతా లేమూ, అయ్యగారు మమ్మల్ని దేవుళ్ళా చూసుకుంటున్నారు. మేము నిత్యం ఆయన పనేచేసి ఆయన్నే తలుచుకుంటుంటాం. అయ్యగారు కేంపెళితే మాకు పనేమీ వుండదు. గోళ్ళు గిల్లుకోవడంతప్ప. మీరు 'ఊ' అనండి, రేపీ పాటికి అన్నీ రడీచేసి ఆవకాయ పెట్టేస్తాం. అని ఊపిరాడకుండా యిలా కలగచేసేసుకుంటే నన్నేం చెయ్యమంటారు. డబ్బిచ్చి సరుకులు తెప్పించేశాను."

"అమ్మగారూ! ఈ ముక్కల్ని చూడండి. ఇంకా సన్నగా తరగాలంటారా"! అంటూ నందికేశ్వరుడు గదిలోకి దూరి, నరసింహాన్నిచూసి బోల్డంత ఆశ్చర్యం నటించి "నమస్కారం సార్! ఎప్పుడొచ్చారు?....వస్తా.... పనుంది" అని మాయమయ్యాడు.

"సరే! ఇన్ని కాయలెందుకే నీ మొహం యిడ్చా! ఏదైనా వ్యాపారం పెడతావా?"

"మీరు మరీనూ. మొన్న మన రెండో అమ్మాయి కార్డు రాసింది. బరోడాలో మామిడికాయలు దొరకవూ. నీకు వీలుంటుందా? అని. మరేనండోయ్. ఓనాడు క్లబ్బులో బరోడా మహారాణి మన అమ్మాయిని స్వయంగా పలకరించిందట కూడానూ. మీ దేశంలో ఆవకాయన్నది ఏదో పెట్టుకుంటారట నిజమేనా?" అని.

"అక్కయ్యగారూ! ఇంగువ పొడివేసి నూనె పొయ్యాలా నూనెపోసి ఇంగువ పొడి వెయ్యాలా" అని దౌటు అడిగాడు వాళ్ళిద్దరిమధ్యకూ దూసుకువచ్చిన శ్రీముఖలింగం. "హలో! ఇదేనా రాక?" అంటూ సొంత బావమరదిలా నరసింహాన్ని పలకరించి, "వస్తా, కాస్త పనుంది రేపు ఆఫీసులో కలుద్దాం" అంటూ గారపళ్ళతో యికిలించి పెరట్లోకి దూకాడు దౌటు తీరకుండానే.

"మీ ఆఫీసువాళ్ళంతా ఎంతో కలుపుగోలు మనుషులండీ" మెచ్చుకొంది కామాక్షి.

"నీ పిండాకూడు, నీకేం తెల్సు వాళ్ళ సంగతి. ఆ రోలు నంటిపెట్టుకున్న ఆ జులపాలవాడు కూష్మాండేశ్వరరావు ఆఫీసుల్లో పని చేస్తున్న ఆడాళ్ళని యింత వరకూ అయిదుగురిని లేపుకుపోయాడని వాడిమీద బారెడు రిపోర్టు వుంది. ఆ పైపిస్టుపిల్ల వాడి కంట పడకుండా చెయ్యడానికి నా తలప్రాణం తోక్కొస్తోంది. ఇప్పుడు చూడు, వాడు పబ్లిగ్గా ఆమెతో ఎలా రాసుకు పూసుకు తిరుగుతున్నాడో. రేపేదన్నా అయిందంటే నన్నట్టుకుంటారు."

"చాల్లెండి. మీ మాటకి అర్థం పర్థం వుండదు. వాళ్ళు ఉదయం నుంచి వళ్ళు దాచుకోకుండా పని చేస్తున్నారు. యిప్పటికో యాభై కేజీల గుండ కొట్టుంటారు."

"అమ్మగారూ" అన్న మరో కేక విని "ఇదిగో వస్తున్నా" అంటూ పెరట్లోకి


## దాతలకు విజ్ఞప్తి



ఈ చిన్నారి పాప వయస్సు 7 సం॥లు పుట్టుక నుండి గుండె జబ్బుతో (Ventricular Septal defect of the heart) బాధపడుతున్న ఈ పాప తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు తాలూకా ఏడిద గ్రామ నివాసులు అయిన శ్రీ పి. వెంకటాచార్యులుగారి ముద్దులపాప. ఈ చిరంజీవి కొరకు ఈమె తండ్రిగారు గత 7 సం॥లు నుండి శక్తికి మించి ఖర్చు పెట్టుచున్నారు. కాని ఫలితము లేకున్నది. కాని ప్రస్తుతము ఈ చిన్నారి పాప ప్రాణము కాపాడుటకు గుండెకు శస్త్ర చికిత్స (Open heart Surgry) రాయవెల్లూరులో చేయించట తప్పనిసరి అయినది. కనుక దాతలు, ధర్మ సంస్థలు ముందుకువచ్చి ఈ కార్యక్రమం జయప్రదముగా జరుగుటకు విరివిగా తమ తమ విరాళములు పంపవలసిందిగా కోరుచున్నాము.

Secretary & District Chairman
Lions Club of Mandapeta, District 324.C, MANDAPETA.
Alamuru Taluka, E G Dt-533 308.

వరిగెత్తింది కామాక్షి.

గవర్నమెంటు యిన్ని రూల్సు, రెగ్యులేషన్సు పెట్టింది కాని, ఆఫీసర్ల పెళ్ళాలకంటూ ఓ కోడ్ ఆఫ్ కాండక్టు యెందుకు పెట్టలేదా అని వాపోయాడు నరసింహం.

* * *

మర్నాడు ఆఫీసులో డిసిప్లిన్ లోపించినట్టు తోచింది నరసింహానికి. ఇది ఆవకాయ ప్రభావమేమోనని అనుమానమేసింది. అనుకున్నట్టే గుమాస్తాలు ఏవన్నమందీ విచ్చలవిడిగా బాతాకానీ కొడుతున్నారు. కాయ సెలక్షన్ లగాయతూ జాడీలకు వాసిన బిగించేదాకా ఆ మహోద్యమంలో తమ తమ పాత్రల సింహావలోకనం చర్చలద్వారా జరుగుతోంది. అసలెవరూ తమ కలాలకి కేప్‌లు తీసినట్టులేదు.

ఎడ్మినిస్ట్రేషనులో తను దిగజారిపోతున్నానేమోనని అనుమానం కలిగి వీళ్ళనో లైన్లో పెట్టకపోతే మరీ పేట్రేగిపోతారేమోనన్న భయంతో ప్రతి సీటు దగ్గరకూ వెళ్ళి తనికీ చేయసాగాడు నరసింహం.

"ఏమయ్యా కూర్మావతారం? కాయితాలు రిసీట్ చేయకుండా ఏమిటి దిక్కులు చూస్తున్నావు?"

"అబ్బే ఏం లేదు సార్! నిన్న కాస్త జీడి కారి, చెయ్యి పొక్కింది" అంటూ బొంత కట్టు కట్టిన చెయ్యి చూపించాడు.

నరసింహం నిశ్శబ్దంగా హూంకరించి టైపిస్టు సీటు దగ్గర కెళ్ళాడు. చంద్ర సహోదరి టిక్కు టిక్కుమంటూ ఒంటి వేలితో గంటకో అక్షరం టైపు కొడుతోంది.

"ఏం తల్లీ? ఇదేనా నీ స్పీడు" కన్నెర్ర జేశాడు

"మరేమో సార్, నిన్నటి రోకటిపోట్లకి వేళ్ళు లాగేస్తుంటే కాస్త నొప్పిగా వుంటేనూ...." అని నీళ్ళు నముల్తూ కొంగు గట్టిగా కప్పేసుకుంది మెలికలు


రీటా శిరోజ సంరక్షణ



జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి.

రీటా వాడి. మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

# రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును




స్త్రీలూ పురుషులూ వాడదగ్గది

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది.

# మల్లెపందిరి

## చలి

అయి దినమణిరేషః క్లేశిత శ్శీతసంఘైః
అథ నిశి విజభార్యాం గాఢ మాలింగ్య దోర్భ్యాం।
స్వపితి పున రుదేతుం సాలసాంగస్తు తస్మాత్
కిము న భవతు దీర్ఘాహైమినీ యామినీయమ్॥

చలికి తట్టుకోలేక సూర్యుడు త్వరగా ఇంటికి వెళ్ళి భార్యాపరిష్వంగంలో నిద్రించాడు. మళ్ళీ లేవాలంటే మహా బద్ధకంగా వుంది. అందుకే చలి కాలంలో రాత్రులు దీర్ఘమైపోతాయి.

—సౌభరి

తిరిగిపోతూ.

మనసులోనే పళ్ళు పటపటలాడించి "పోనీ ఆ కూష్మాండేశ్వరరావు కివ్వలేక పోయావా? పైపుచేయవలసిన కాయి తాలు"

"కూష్మాండేశ్వరరావు కంట్లో కారం పడి కళ్ళు వాచాయట. సెలవు పెట్టాడు" అని ధీమాగా చెప్పాడు ఎష్టాబ్లిష్‌మెంటు క్లార్కు.

ఆవకాయ బాపతు హేంగోవరు మరీ యింత వుధృతంగా వుంటుందని వూహించని నరసింహాన్ని ఈ సంజాయిషీ పరంపరలు చిర్రెత్తించేస్తున్నాయి.

"ఔనూ! విరూపాక్షయ్య కనపడ్డే. అతని కేమొచ్చింది?"

"ఆఫ్టర్ నూన్ వస్తానన్నాడండి" వకాల్తా పుచ్చుకున్నట్లు చెప్పాడు పకీరు.

"ఏం? హాస్పిటల్‌కు వెళ్ళాలని కుంటి సాకు చెప్పమన్నాడా?"

"కాదండి. నిజంగా వెళ్ళాడండి."

"పాపం. మరక త్రిపీటలో చెయ్యి తెగింది కాబోలు."

"కాదండి. పుల్లగా వున్నాయా లేదా అని పదేసి కాయలకో ముక్క సాంపిలు చూశాడు. మోషన్స్ పట్టుకున్నాయి."

"యూ! షటప్!" అనబోయి సభ్యత అడ్డొచ్చి, అన్నం మానేసి మేనేజర్ సీటు కూడా ఖాళీగా వుండడం చూసి "శ్రీముఖలింగంగారు ఆవకాయ దెబ్బతో అలిసి పోయారు కాబోలు" అన్నాడు వ్యంగ్య ధోరణిలో జనాంతికంగా.

"చిత్తం. కాదండి. ఇవ్వాళ ఆరింట్లో ఆవకాయ పెట్టుకుంటారట. లేటుగా వస్తానని మీరడిగితే చెప్పమన్నారు" అన్నాడు పరమయ్య.

కుదేలయిపోయాడు నరసింహం. ఇంకెవ్వర్నడిగినా ఈ ఆవకాయ సమాధానమే వస్తుందని, ఏం చెయ్యాలో తోచక తన సీట్లో కూలబడ్డాడు. ఇందాకట్నించి కుతకుతలాడుతూ, మానసికంగా జుట్టు పీకేసుకుంటున్నందువలన, జుట్టు చెదిరిన అనుమానమేసి కోటుజేబులోని దువ్వెనతో దువ్వుకోబోతూంటే కిళ్ళీ నములూ హుందాగా వచ్చి టేబిలు కెదురుగా నిలబడ్డాడు శ్రీముఖలింగం, బాస్ మంచి హుషారులో వున్నాడన్న ధీమాతో.

ఆవకాయ కారణాలతో సతమతమవుతూ ఆవకాయతెచ్చిన అనర్థానికి మండిపోయి, మనసంతా ఆవకాయమయమై ఆవకాయన్న పదాన్ని తలుచుకుంటేనే కంపరమెత్తిపోతున్న నరసింహం మేనేజర్ని చూసి "ఆఫీసుకింత లేటా?" అని అరవబోయి "ఆవకాయకింత ...." అని రభీమని నాలిక్కరుచుకున్నాడు.

పాయింటు కొచ్చేశాడన్న భరోసాతో ఊడగా మిగిలిన పదిహేడు గారపళ్ళతో ఇకిలించి, చటుక్కున కుర్చీలాగి నరసింహానికెదురుగా చతికిలబడి వళ్ళు విరిచి బల్లమీద చేతులు వేయగానే నరసింహం అదిరిపోయాడు— వీడెక్కడ టేబిలు మీదుగా తన భుజాలపై కెక్కి స్వారీ చేసేస్తాడో అని.

* * *

ఆ రోజు జీతాల రోజు. అయిదవగానే అందర్నీ పిలిచి జీతాల కవర్లలో పెట్టి స్వయంగా బట్వాడా చేశాడు నరసింహం.

అంతరూ కవర్లు విప్పి డబ్బులు లెక్కెట్టుకున్నారు సొమ్ముతగ్గినట్లనిపించి. ఒకళ్ళ మొగాలు ఒకళ్ళు చూసుకుంటూ ఇందులో తిరకాసేమిటో అర్థంకాక నరసింహంకేసి తిరిగారు.

నరసింహం ఒక మాంత్రికుడులా డ్రాయరులోంచి మరో కట్ట పీల్డు కవర్లు తీసి అందరికీ పంచిపెట్టాడు. అనుమానంగా అందుకొని చించి చదువుకోసాగారు అందరూ. అది నరసింహం స్వహస్తాలతో రాసిన తాఖీదు.

"మూకుమ్మడిగా మీరుపెట్టిన సెలవుకు తగిన కారణం లేనందున ఒక రోజు జీతం మినహాయించడం జరిగిందని తెలియచేయడానికి విచారిస్తున్నాను. ఆ రోజునుంచి ఈ రోజుదాకా మీ ఎఫిషియన్సీ యెందుకో పడిపోయింది. దాని వలన పెండింగు ఫైల్సు పేరుకుపోయాయి. వాటిని క్లియరు చెయ్యడానికి మరోనెల పట్టవచ్చు. కనక ఏటా యిచ్చే మీ ఇంక్రిమెంటు ఒకనెల వాయిదా వేయక తప్పలేదని తెలియజేయడానికి చింతిస్తున్నాను", అని వుంది.

నిర్ఘాంతపోయారు అందరూ. వళ్ళు మండి తిట్టుమీద తిట్టు మనసులోనే తిట్టుకున్నారు సిబ్బంది యావత్తూ. అప్పనంగా పెట్టిన ఆవకాయ బాపతు శ్రమ బూడిదలో పోసిన పన్నీరయినందుకు ఉడికిపోతూ ఉక్రోషంతో చూశారు నర'సింహం'కేసి.

మూడు సింహాల అధికార ముద్రలో మధ్య సింహంలాకనపడ్డాడు నరసింహం.

నిస్సహాయంగా మనసారా "వీడి ఆవకాయ బూజుపట్టుగాక!" అని శాపనార్థాలు పెట్టుకుంటూ వెను తిరిగారు.

"ఆగండి." అంది మరో సింహం.

ఇంకేం కొంప ముంచుతాడో అన్నట్టు చూశారు నరసింహంకేసి.

"ఈ విషయంలో మరొకరి దోషం వుండటం నాకిష్టంలేదు" అని బీరువాలోంచి ఏవో పొట్లాలు తీసి టేబిలుమీద పెడుతూ "మీరు భక్తితో, శ్రద్ధగా, శ్రమపడి మా ఇంట్లో పెట్టిన ఆవకాయ అందరూ పంచుకోడం నా అభిమతం."

పొట్లాలకేసి చూశారు సిబ్బంది.

అందులోని ఆవకాయ కొంటెగా వెక్కిరించినట్టు తోచింది అందరికీ.

"తీసుకోండి" గర్జించింది మూడో సింహం.

తలో మూడు కేజీల పొట్లాలు అందుకొని టన్నున్నర బరువు మోస్తున్నట్లు భారంగా కదిలారు గుమాస్తాగిరులు. ●